

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ధాన్యం రైతులకు 24 గంటల వ్యవధిలోనే ప్రభుత్వం నగదు



**నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త** నెల్లూరు పొదలకూరు పిఎ సిఎస్ పరిధిలోని తాటిపర్తి ధాన్యం కొను గోలు కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల వ్యవధిలోనే ప్రభుత్వం నగదు చెల్లించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 వ తేదీన తాటిపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రం నందు బిజ్జం రమణా రెడ్డి అనే రైతు తన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా విక్రయించారనీ. గడచిన 24 నుండి 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో పౌర సరఫరాల శాఖ నుంచి రు.4.53 లక్షల నగదు జమ చేసిందనీ తెలిపారు. డిసి ఓ గుర్రప్ప మాట్లాడుతూ సత్వరమే రైతుల ఖాతాలలో డబ్బు జమచేయడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, పొదలకూరు సంఘ సిఇ ఓ.కే.రాధా కృష్ణ రెడ్డి గ్రామ VAA ఆధ్వర్యంలో రైతును సన్మానించడం జరిగిందనీ ఆయన తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి 4, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 58.259 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2480, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.749 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ఎంపీ వేమిరెడ్డి చొరవతో రైల్వే స్టేషన్లలో సమస్యలకు పరిష్కారం

### ఎంపీ ప్రస్తావించిన రైల్వే సమస్యలపై స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సమస్యల పరిష్కారం

### ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని వెల్లడి



**నెల్లూరు రూరల్, మార్చి 4, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిధిలోని రైల్వేస్టేషన్లలో నెలకొన్న కనీస వసతులపై దక్షిణ మధ్య రైల్వే స్పందించి పరిష్కరించింది. నెల్లూరు జిల్లా పరిధిలో రైల్వే స్టేషన్ల పరిధిలో నెలకొన్న కనీస మౌలిక వసతులపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు లేఖ రాశారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు రైల్వేస్టేషన్‌లో నీటి సమస్యలు, కావలి రైల్వే స్టేషన్ పరిధిలో చెత్త తరలింపు, వర్షాకాలంలో నీటి లీకేజీలు, ట్యాప్ కనెక్షన్లు, స్టేషన్ పరిధిలో బెంచీల ఏర్పాటు, ప్రయాణికులు కూర్చునేందుకు సరైన వసతులు లేకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. ఇక నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాల్సిన ఆవశ్యకతను లేఖ ద్వారా తెలియజేశారు. అలాగే స్థానికంగా అపరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ వంటి కనీస వసతులపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని లేఖలో పేర్కొన్నారు. దాంతో పాటు మనుబోలు రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించారు. ప్రయాణికుల అవసరార్థం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఎంపీ కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రస్తావించిన సమస్యలను పరిశీలించిన జీఎం అరుణ్ కుమార్ జైన్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేసి సమస్యలను పరిష్కరించినట్లు ప్రత్యేక లేఖ విడుదల చేశారు. అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయాణికులకు ఎక్కడా అవస్థలు లేకుండా చూస్తామని, సిబ్బందిని కూడా అప్రమత్తం చేసి మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## కండలేరు గురుకులంలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోండి

**కండలేరుడ్యాం (రాపూరు), మార్చి 4, ప్రభాతవార్త** కండలేరు డ్యాంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో 2025.2026 విద్యాసంవత్సరానికి సంబందించి చదువుకునేందుకు అర్హులైన బాలికలు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్స్‌పాల్ కె. బారతీ కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది 5వ తరగతి మరియు ఇంటర్ మీడియట్ ప్రధమ సంవత్సరంలో ప్రవేశానికి ఈ నెల 6వ తేది గురువారం లోపు అన్‌లైన్‌లో మీసేవ ద్వారా లేదా సమీపంలోని గురుకుల పాఠశాలలో నేరుగాకాని ధరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. 5వ తరగతిలో ప్రవేశానికి ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న వారు, ఇంటర్ ప్రధమ సంవత్సరంలో ప్రవేశానికి పదవ తరగతి చదువుతున్న వారు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలి

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించండి



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని లక్ష్యాన్ని సాధించడంలో ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ క్రియాశీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం అసెంబ్లీలో ఎంఎస్ఎంఈల స్థాపనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆమె పలు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజ.కవర్గంలో ఇఫ్‌కో కిసాన్ సెజ్ ఏపీఐఐసీ భూములతో పాటు కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి చెందిన వంద ఎకరాలకు పైగా భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో ప్రభుత్వం చొరవ చూపి ఎంఎస్ఎంఈ కింద ప్రోత్సాహకాలు అందిస్తే స్థానికంగా పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఎంఎస్ఎంఈలను స్థాపించి ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ఓరియెంటేషన్ విక్షణ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అటు రాయలసీమ జిల్లాలు మొదలు, ఇటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల వరకు వ్యవసాయం ఉత్పత్తులు విక్రయించేందుకు మెగా అగ్రికల్చర్ యాడ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని సముద్ర తీర ప్రాంతంలో ఇసుక మేత కారణంగా మత్స్యకారులు సముద్రంలోకి పడవలు తీసుకెళ్లేందుకు అవస్థలు పడుతున్నారన్నారు. తీరప్రాంతమంతా డెడ్జింగ్ చేయడం ఖర్చుతో కూడుకున్న పని అని, కోవూరు నియోజకవర్గ పరిధిలోని సముద్ర తీర ప్రాంతంలో మినీ జెట్టీల నిర్మాణం చేపట్టి మత్స్యకారులను ఆదుకోవాలన్నారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానమిస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ముగ్గురు ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్లను నియమిస్తామని, ఎంఎస్ఎంఈ స్థాపన పట్ల ఆసక్తి చూపే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ పాలసీలకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని అందిస్తామన్నారు.

## భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరు పాటించాలి

### అదానీ కృష్ణపట్నం పోర్టు సిఈఓ జగదీష్ పటేల్



**ముత్తుకూరు, మార్చి 4, ప్రభాతవార్త** భద్రతా ప్రమాణాలు నిరంతరం పాటిస్తూ ప్రతి ఒక్కరూ సమర్ధవంతంగా పనిచేయాలని తద్వారా సురక్షితమైన, అనుకూలమైన కార్యనిర్వహణ వాతావరణాన్ని అనుక్షణం ఉండేటట్లుగా చూసుకోవాలని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) జగదీష్ పటేల్ చెప్పారు. మంగళవారం కృష్ణపట్నం నౌకాశ్రయంలో జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసిన తరువాత సిఇఒ మాట్లాడుతూ భద్రత ప్రతీ ప్రాంతంలో సుస్పష్టంగా కనిపించాలని ఆ నిబద్ధతతో ప్రతి ఒక్కరూ విధిగా పని చేయాలని చెప్పారు. ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగితే ఆ వ్యక్తి యొక్క కుటుంబం ఎక్కువగా ప్రభావితమవుతుంది కాబట్టి పని ప్రదేశంలో ప్రమాదాలు మరియు ప్రమాదాల నుండి తనను తాను రక్షించుకోవాలన్నారు. అందువల్ల ప్రమాదకర ప్రవర్తనలను తొలగించడం ద్వారా భద్రత అనేది వ్యక్తిగత అజెండా అని ఆయన అన్నారు. ఎకెపిఎల్ బృందం ఈ నెల 4వ తేది నుండి 10వ తేది వరకు 54వ జాతీయ భద్రతా వారోత్సవ వేడుకలను "అభివృద్ధి చెందిన భారత దేశానికి భద్రతా, ఆరోగ్యము చాలా అవసరం" అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నట్లు సిఈఓ తెలిపారు.

## వీసిల రాజీనామాలపై విచారణకు పట్టుబట్టిన చంద్రశేఖర్ రెడ్డి

### ఆదారాలు ఇవిగో లోకేష్



**నెల్లూరు రూరల్, మార్చి 4, ప్రభాతవార్త** నేడు గుంటూరు జిల్లా ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 17 మంది విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్‌లర్ల బలవంతపు రాజీనామాలపై గౌరవ మండలి స్పీకర్ ద్వారా మంత్రి లోకేష్‌కు ఆధారాలు అందజేసి మాట్లాడారు. గవర్నర్ ఆమోదంతో మాత్రమే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్స్‌లర్లను నియమించడం. తొలగించడం జరుగుతుందని అన్నారు. వైస్ చాన్స్‌లర్లను రాజీనామాలు చేయమని చెప్పడానికి ఏ సంబంధం లేని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యార్ ఎడ్యుకేషన్‌కు, ప్రభుత్వానికి ఏమీ హక్కు ఉందని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి తెలుగుదేశం పార్టీ రాజకీయ కుట్రెనాన్నారు. జూన్ 26 వ తేది నుంచి జూన్ 30 వరకు కేవలం నాలుగు రోజుల వ్యవధిలో 17 మంది వైస్ ఛాన్స్ లర్లు రాజీనామాలు చేస్తే ఎందుకు దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించలేదని ప్రశ్నించారు. ఈ విషయాలన్నిటినీ ప్రశ్నిస్తుంటే మంత్రి లోకేష్ 2019 లో వైసిపి ప్రభుత్వంలో వీసి ల రాజీనామాల విషయాన్ని ప్రస్తావించడం హాస్యాస్పదమన్నారు. అది టీడీపీ చేసిన తప్పిదాల కారణంగా కోర్టు నిర్ణయం ప్రకారం జరిగిన అంశమే తప్ప రాజకీయ అంశం కాదు అని దానికి సంబందించిన కోర్టు ఉత్తర్వులను చైర్మన్ కి అందచేశారు 2019 నుంచి యూజీసీ నిబంధనల ప్రకారం తమ ప్రభుత్వం యుజిసి సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసిన నిబంధనలు ప్రకారమే.. వైస్ ఛాన్సర్లను నియమించడం జరిగిందన్నారు. 17 మంది విసి ల రాజీనామాలపై శాసన మండలికి తాము సమర్పించిన ఆధారాలను పరిగణలోకి తీసుకొని, విచారణ జరిపించాలని మంత్రి లోకేష్ ను చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## చౌదరి పాలెం లో పొగాకు బ్యారెన్ దగ్ధం



**కావలి రూరల్ మార్చ్ 3 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చౌదరిపాలెం గ్రామం నందు చిడిబోతు వెంకటేశ్వర్లు కు సంబంధించిన పొగాకు బ్యారెన్ మంగళవారం దగ్ధమైంది ఈ ప్రమాదంలో బ్యారెన్ సామాగ్రి తో పాటు బ్యారెన్ లో పేర్చి ఉన్న పొగాకు మొత్తం కాలి బూడిదయింది ప్రమాదం విషయం తెలిసిన వెంటనే కావలి అగ్నిమాపక కార్యాలయం అధికారి రామ సిద్ధార్థ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేయడం జరిగింది కావలి రూరల్ ఎస్సై తిరుమల్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడి నుండి వివరాలు తీసుకోవడం జరిగింది. ఈ ప్రమాదంలో 6 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకొని పరిహారం అందించాలని బాధితుడు వాపోయాడు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వక్తృత్వపు పోటీలు



**నెల్లూరు క్రైమ్, మార్చి 4, ప్రభాతవార్త :** జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థినీ విద్యార్థులకు సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం, మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం వేధింపులపై మౌనాన్ని వీడడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితంసవాళ్లు, పరిష్కారాలు, మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశాలపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సమాజంలోని మహిళలో ఆత్మస్థైర్యాన్ని, మహిళల శక్తిని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా, మహిళా సమస్యల పరిష్కారంనకు విద్యార్థుల యొక్క ఆలోచనలు, వారి నైపుణ్యం వెలికితీయడానికి వకృత్వ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య పేర్కొన్నారు. అందులో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వకృత్వ పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వకృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తీకరించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. టౌన్ డిఎస్పి సింధు ప్రియ, సిఐ సుబ్బారావు, డిటిసి సీఐ నాగేశ్వరమ్మ, వెల్ఫేర్ ఆర్ ఐ రాజారావు, జడ్జిలుగా సీనియర్ లెక్చర్స్, పలు పాఠశాల, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

### జనసేన మండలాధ్యక్షులు మాదవ్



**బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త** కలిసి నడిచి జనసైనికులు సగర్వంగా వేడుక చేసుకుందాం రండి,ఈనెల 14న పిఠాపురం నియోజకర్గంలో చిత్రాడ ఆవిర్భావ ఉత్సవంకు మండల జనసేన కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని జనసేన మండలాధ్యక్షులు దేవూరు మాదవ్‌రావు పిలుపు నిచ్చారు.మంగళవారం పోస్టర్లు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు పది సంవత్సరాల పాటు సామాన్య ప్రజలకు సమస్యల గొంతుకు తానై ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ గత సంవత్సరం ఆవిర్భావ సభలో ఈ సారి గెలిచి ఆవిర్భావ వేడుక చేసుకుందాం అని అన్నారు. అన్నట్టే వందశాతం స్టైకింగ్ రేటుతో యావత్ భారత దేశం గర్బించ దగ్గ స్థాయిలో సాధించిన విజయ వేడుకలలో జనసేన శ్రేణులన్నీ భాగస్వాములు కావల్సిందిగా పిలుపునిచ్చారు. మననేత పవన్ కళ్యాణ్‌ని గెలిపించిన పిఠాపురంలో అభివృద్ధి చూసిన ప్రతి గడప సాదరంగా ఆహ్వానం పలుకుతోంది. అందరం కలిసి ఈకార్యక్రమానికి వెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు టి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు పి.సురేష్ వి సాయి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఏజెన్సీల భాగస్వామ్యంతో పార్కుల నిర్వహణ

### అదనపు కమిషనర్ వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 4 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజా పార్కుల నిర్వహణలో ప్రముఖ వ్యాపార సంస్థలను ప్రైవేటు ఏజెన్సీలుగా భాగస్వామ్యులను చేస్తూ పార్కుల నిర్వహణ చర్యలలో మెరుగైన మార్పులు తేనున్నామని అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ తెలియజేశారు. నగరానికి చెందిన వివిధ ప్రముఖ వ్యాపార సంస్థలకు చెందిన ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ వారితో మాట్లాడుతూ ప్రైవేటు ఏజెన్సీల ఆధ్వర్యంలో ప్రతి పార్కులో నూతనంగా వాచ్ మెన్, గార్డెనర్ లను నియమించి పార్కుల నిర్వహణను మరింత ప్రణాళిక బద్ధంగా చేపట్టనున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని మొత్తం 64 పార్కులకు గాను 36 ప్రజాపార్కుల నిర్వహణలో భాగస్వామ్యం చేసేందుకు ప్రైవేటు ఏజెన్సీలను సిద్ధం చేస్తున్నామని, మరికొద్ది రోజుల్లో ఇతర ఏజెన్సీల నుంచి కూడా అనుకూలమైన స్పందన ఆశిస్తున్నామని అదనపు కమిషనర్ తెలియజేశారు.ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈలు శ్రీనివాసరావు, శేషగిరిరావు, డి.ఈ సుధేష్ణ, లలిత జ్యువెలర్స్, చందన బ్రదర్స్, శుభమస్తు షాపింగ్ మాల్, యాక్ట్ సిటీ ఛానల్, జోయ్ అలుకాస్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, డి.ఆర్. ఉత్తమ్ హోటల్ తదితర వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక తనీఖీ బహిరంగ ప్రజావేదిక

**చేజర్ల మార్చి 4 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధీ హామి పథకం చేపట్టిన పనులకు సంబందించి 17వ విడత సామాజిక తనీఖి బహిరంగ ప్రజావేదిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణం నందు బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ విజయలలిత తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధీ హామి పథకం ఏప్రిల్ ఒకటో తేది 2023 సంవత్సరం నుండి మార్చి 31 వ తేది 2024 సంవత్సరం వరకు సామాజిక తనీఖి నిర్వహించను న్నామన్నారు. ఉపాధీ హామి పనులు పంచాయితీ రాజ్ ఇరిగేషన్ శాఖ సామాజిక పెన్షన్లు సంబందించి బహిరంగ ప్రజా వేదికలో నివేదికలు వెలువరించనున్నారు. కావున మండల ప్రజలు ప్రజా వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆరోగ్యకార్యకర్తలకు తలసేమియావ్యాధిపై అవగాహన సదస్సు




**కావలి, మార్చి 4 ప్రభాతవార్త** తలసేమి యా వ్యాధిపీడిత బాలలకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని కావలి రెడ్‌క్రాస్ తలసేమియా డేకేర్ సెంటర్ నిర్వహణాధికారిణి డాక్టర్ రమ్య తెలిపారు. కావలి వెంగళరావునగర్ అర్బన్‌హెల్త్‌సెంటర్‌లో జరిగిన ఆశాదినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియావ్యాధిని గుర్తించడంపై మంగళవారం సామాజిక ఆరోగ్యకార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్ రమ్య మాట్లాడారు. తలసేమియా పుట్టుకతోవచ్చే జన్యుపరమైన వ్యాధి అని తెలియచేశారు. ఈ వ్యాధి ఉన్న పిల్లలకు బోన్మ్మారోనుండి రక్తం ఉత్పత్తికాదని, వారి ప్రాణాలు కాపాడాలంటే తరచూ రక్తం ఎక్కించుకోవాలని తెలిపారు. సామాజిక ఆరోగ్య అధికారులు, కార్యకర్తలు తమ పరిధిలని రక్తహీనత కలిగిన పిల్లలను కనిపెట్టి రెడ్‌క్రాస్‌కు సమాచారమిస్తే తాము వారికి వ్యాధినిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి ఉన్నవారికి ప్రతినెలా రక్తం ఎక్కించడంతోపాటు మందులు, బలవర్ధక ఆహారం ఉచితంగా అందచేస్తామని తెలియచేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వ హిస్తామని తెలిపారు. సామాజిక ఆరోగ్య అధికారులు, కార్యకర్తలు, తమకు సహకరించాలని కోరారు. రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రి కన్వీనర్ కె.హరినారపరెడ్డి, సభ్యులు కల్లయ్య, అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యాధికారులు డాక్టర్ మేఘనాథ్, డాక్టర్ ఫరూఖ్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వైభవంగా పరమేశ్వరుని కళ్యాణం



**మనుబోలు మార్చి 4 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని చెర్లోపల్లి రైల్వేగేట్ సమీపంలో ఉన్న శ్రీ విశ్వనాథస్వామి సన్నిధిలో పార్వతీ పరమేశ్వరులకు మహాశివరాత్రి పర్వదినాన నిర్వహించిన కళ్యాణంలో భాగంగా రాత్రి ఏకాంతసేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీవిశ్వనాథ స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరులు ప్రత్యేక పూల మండపంలో అందంగా అలంకరించారు. వివిధ రకాల పండ్లు వేలాది స్వీట్స్ వైభంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంగళవాయిద్యాలు కోలాటాలు కూడి పూడి నృత్యాలు భక్తులను అలరించాయి. ఈకార్యక్రమానికి ఉభయదాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన గందర్ల కిష్టయ్య అన్నపూర్ణమ్మ దంపతులు వ్యవహారించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పార్వతీ పరమేశ్వరుని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులూ ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి



**కలిగిరి, మార్చి 4, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు పనివత్తిడివల్ల ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా విదులు నిర్వహిస్తుంటారని కానీ ఉద్యోగాలతోపాటు ఆరోగ్యంకూడా ముఖ్యమేనని నిజాం ఇనుష్యాట్‌కు చెందిన ఫిజియో తరిపిష్టు రమేష్ తెలిపారు. మంగళవారం కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో మండలంలోని అన్ని పంచాయితీల కార్యదర్సిలు, విఆర్ఓలకు వారి ఆరోగ్యంపట్ల ఒకరోజు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైనరమేష్ మాట్లాడుతూ విదుల్లో ఉన్న ఉద్యోగస్తులకు పని వత్తిడివల్ల వచ్చే వత్తిడిలను ఎలా ఎదుర్కోవాలి, చిన్నచ్ని ఆరోగ్య సమస్యల్ని ఎలా జయంచాలి అనే విషయమై వారితో చర్చించారు. ప్రభుత్వ ఉద్యోగి ఉరుకుల, పరుగులతో విదుల నిర్వహిం చాలంటే ఏకాగ్రత అవసరమన్నారు. కార్యాలయాల్లో ఒకేవిదమైన బంగిమలో కూర్చోవడం వల్ల అతి చిన్న వయస్సులోనే మోకాళనొప్పులు, మైగ్రేషన్ ,తలనొప్పి, అలసట తదితర అనారోగ్య సమస్యలు వస్తుంటాయ న్నారు. అలాంటి వత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉండాలంటేపాటించవలసిన నియమాలు తెలియ జేశారు. హీట్ తెరిపీఇన్స్ట్రుమెంట్ విదానానికిసంభందించి మెటీరియల్స్‌ని ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ ప్రత్యూష, కార్యదర్సిలు, విఆర్ఓలు పాల్గొన్నారు.

## అదనపు లోడు క్రమబద్దీకరణకు 50 శాతం రాయితీ



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అదనపు లోడు క్రమబద్దీకరణకు జూన్ 30 వరకు గడువు ఉందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్ చౌదరి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు నేతాజీనగర్‌లోని ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయంలో మంగళవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలోని ట్రాన్స్‌కో డీఈలు, ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు ఈ అదనపు లోడు క్రమబద్దీకరణపై విద్యుత్ వినియోగదారులకు మరింత అవగాహన కల్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. గడువు తీరిపోయిన తర్వాత అదనపు లోడు ఉందని గుర్తిస్తే వినియోగదారులు వంద శాతం డెవలప్‌మెంట్ ఛార్జెస్ చెల్లించాలని దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చినచ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలోని లక్షా 10 వేల మంది గృహ వినియోగదారులు స్వచ్ఛందంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకంపై కూడా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారుడే ఉత్పత్తి దారుడుగా మారితే కరెంటు బిల్లు తగినగంచుకోవడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు. వినియోగదారులు కూడా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుసూదన్‌రెడ్డి, సతీష్, సురేంద్ర, వెంకటేశ్వర్లు, డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు , తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారంపర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జనార్ధనం నాగరాజాచార్యులు అభిషేక పూజలు సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామి, ఉన్నారు.

## కండలేరులో 51.439 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), మార్చి4ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయానికి51.522 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 835 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిస్ ద్వారా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 120 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1065 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## వృద్ధాప్య, వితంతు పెన్షన్లకై ఎదురు చూపులు

**మర్రిపాడు, మార్చి4; ప్రభాతవార్త:** మర్రిపాడు మండల పరిధిలోని గ్రామాల్లో వృద్ధాప య, వితంతు పెన్షన్ల కోసం అర్హతకలిగిన వారు నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. వయోభారంతో పనులు చేసుకోలేక , చేతిలో డబ్బులు లేక వారి జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయి. వైసిపి ప్రభుత్వ హయాంలో చివరి ఏడాది నుండి కొత్త పెన్షన్‌లు అందించడం నిలిపివేశారు. గ్రామాల్లోని మహిళలు తమ భర్తలను పోగొట్టుకొని వితంతు పెన్షన్‌కోసం ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త పెన్షన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. 2023 జులై నుంచి డిసెంబర్ వరకు పెన్షన్లు కోసం కొందరు దరఖాస్తులు మండలంలోని సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో సైట్ క్లోజ్ చేశారు. అర్హులకు చేతిలో సొమ్ము లేక బయట వ్యక్తుల వద్ద చేతులు చాపాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు పెన్షన్లు ఇప్పించాలని చాలా మంది ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి విజ్ఞప్తి చేస్తున్న ప్రజా సప ందనలోను దరఖాస్తులు ఇచ్చిన ప్రభుత్వం నుంచి తగిన ఆదేశాలు రాలేదని అధికారులు చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన వారికి పెన్షన్‌లు మంజూరు చేసి ఆదుకోవాలని మర్రిపాడు మండల ప్రజలు , ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## మహిళా దినోత్సవ వారోత్సవాలు



**దగదర్తి, మార్చి 4, ప్రభాతవార్త** 1వ తేదీ నుండి 8వ తేదీ కావలి ప్రాజెక్టు చెన్నూరు సెక్టారు దుండిగం మెయిన్ అంగన్‌వాడీ సెంటర్‌లో కిశోరి బాలికలకు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అన్ని రకాల చిరు ధాన్యాలు తినాలని చిరుధాన్యాలతో వ్యాధి నిరోధక శక్తి వస్తుందని, ఆరోగ్యం బాగుండాలంటే యోగా ప్రతి రోజు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ టి.వాణి, స్కూల్ టీచర్ జే.సుమన్, అంగన్‌వాడీ టీచర్లు వసుంధరాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఉదయగిరి మండల ప్రజలకు ఎస్సై సూచనలు



**ఉదయగిరి, మార్చి 4, ప్రభాతవార్త** ఉదయగిరి మండల ప్రజలకు మంగళవారం కీలక సూచనలు అందించారు. మోటారు వాహనం చట్ట ప్రకారం 18 సంవత్సరాల దాటిన వారు కూడా లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు. మన ప్రాణ రక్షణ కోసం మనమే మన ప్రాణం కోసం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మహిళలకు అండగా పోలీసు వ్యవస్థ



**వరికుంటపాడు, మార్చి 4, ప్రభాతవార్త** మహిళల సంరక్షణకు పోలీసు వ్యవస్థ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎస్సై ఎం. రఘునాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఉన్నతపాఠ శాలలో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు మహిళా సంరక్షణ పై అవగాహన కల్పించారు. విద్యార్థినీలకు పోటీలు నిర్వహించి బహుమతులుఅందజేశారు. ప్రధానోపాధ్యాయులు పి.మాలకొండయ్య, విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారి.. గంటలో చేధించిన చిన్నబజార్ పోలీసులు



**నెల్లూరు క్రైమ్ మార్చి 4 ప్రభాతవార్త :** తల్లిదండ్రుల నుండి తప్పిపోయిన ఓ చిన్నారిని గంట వ్యవధిలో వెతికి పట్టుకుని పాప తల్లిదండ్రుల వద్దకు చేర్చారు చిన్న బజారు పోలీసులు. స్థానిక ములుముడి వీధికి చెందిన మూడేళ్ల బాలిక మంగళవారంమధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఆడుకుంటూ ఆడుకుంటూ ఏటో వెళ్లిపోయిందని చిన్నబజార్ పోలీస్ స్టేషన్‌లో చిన్నారి తల్లిదండ్రులు సమాచారం ఇచ్చారు. జిల్లా యస్.పి. జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు చిన్న బజార్ CI చిట్టెం కోటేశ్వరరావు సూచనలతో ప్రత్యేక పోలీసు బృందం బాలిక ఆచూకీ కోసం హుటాహుటిన గాలింపు చర్యలు చేపట్టాయి. సాంకేతి కతను వినియోగించి చుట్టుపక్కల వీధుల్లో జల్లెడ పట్టి, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అందుబాటులో ఉన్న సిసి ఫుటేజ్ ల ఆధారంగా, శోధించుకుంటూ వెళ్ళగా, కాపు వీధిలో చిన్నారిని గుర్తించి నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. తప్పిపోయిన సమాచారం అందుకోగానే సత్వరమే స్పందించి సాధ్యమైనంత త్వరగా చిన్నారిని గుర్తించి తల్లిదండ్రులు చెంతకు చేర్చిన చిన్న బజారు పోలీసుల పనితీరు పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తుండగా, ఎస్పీ స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఆడపిల్లలకు బ్యాడ్ టచ్,గుడ్ టచ్‌లపై అవగాహన

**సిద్ధవరం(రాపూరు), మార్చి4ప్రభాతవార్త** సమాజంలోని ఆడ బిడ్డలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌లపై రాపూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధిక అవగాహన కల్పించారు. మహిళా దినోత్సవ వారోత్సవాలలో బాగంగా సిడిపిఓ సునంధ ఆదేశాల మేరకు సిద్ధవరం ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు మహిళా చట్టాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఆడబిడ్డలు ఎదిగేందుకు వారికి మంచి పోషక విలువలుఅవసరమని అవి మిల్లేట్స్‌లో(రాగులు, సజ్జలు, జోన్నలు, మినుములలో)ఎక్కువగా వుంటాయాని వాటిని తీసుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అత్యవసర సమయంలో ఉమెన్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కె. ప్రమీలా, బి. సుభాషిణీ, కె.వరలక్ష్మీ, కె.రామకోటీ.ఓ. శిరీషా, పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, సబ్రీనా బేగం, పలవురు విద్యార్థినీలు వున్నారు.

## రైతులు ధాన్యం కోనుగోలు కేంద్రాల సేవలు పోందండి

**రాపూరు, మార్చి4ప్రభాతవార్త** జోరేపల్లి(రాపూరు), మార్చి4ప్రభాతవార్త వరిపండించే రైతులు ప్రస్తుతం వారి ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ధాన్యం కోనుగోలు కేంద్రాల సేవలు పోందాలని రాపూరు మండల వ్యవసాయాధికారి సోమసుందరం తెలిపారు. మంగళవారం మండలంలోని సిద్ధవరం, జోరేపల్లి గ్రామంలో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు వారి పంటను విక్రయించుకునేందుకు వారి పంట వివరాలు వరి పంట రకం, పంట కోతకు వచ్చే సమయం వంటి వివరాలను ధాన్యం కోనుగోలు కేంద్రాలలో నమొదు చేసుకోవాలనికోరారు. తద్వారా వారి పంటకు గిట్టుబాటు ధరను పోందవచ్చని సూచించారు.

## వైసిపి నాయకులు పై బురద జలడం మంచిది కాదు



**వెంకటాచలం, మార్చి 4, ప్రభాతవార్త:** 72 సంవత్స రాలుగా రాజకీయాలు చేస్తు న్నాం ఎప్పుడు కబ్జాలు ,ఆక్ర మాలు మాకు అలువాటు లేదని కావలనే టీడీపీ నాయకులు మా పై బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారని అది మంచి పద్దతి కాదని వైసీపీ నాయకులు ఆరుగుంట ప్రభాకర్ రెడ్డి తెలిపారు మంగళవారం సర్వేపల్లి లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గిరిజనుల భూమి ఆక్రమలు సంభందించి ,కంపెనీలకు అన్ని సొమ్ము చేసుకున్నట్లు మాపై దగ్గరుండి గిరిజనలు చేత మాపై మాట్లాడించడం మంచి పద్దతి కాదన్నారు. గిరిజనుల భూమికి మాకు ఎలాంటి సంభందం లేదన్నారు. కావలనే టీడీపీ నాయకులు ప్రణాళిక ప్రకారం గిరిజనుల చేత మాపై మాట్లాడిచ్చి మా మీద నిందలు మోపడం సరి కాదన్నారు. అధికారం, అధికార పార్టీ నాయకులు అధికారులు భూములపై సర్వే నిర్వహించి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. ప్రతి నిత్యం కంపెనీల వద్దకు వెళ్లి ధర్నాలు, గతంలో కంపెనీలో పనిచేస్తున్న సిబ్బందిని తొలగించడం వంటి కార్యక్రమాలకు టీడీపీ నాయకులు పూనుకున్నది వస్తవం కాదా అని ప్రశ్నించారు. గిరిజనుల భూములు మేమే అమ్మినట్లు అని నిరూపిస్తే ఎలాంటి చర్యలకైన సిద్ధం అన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ అధికార పార్టీ నాయకులు కలిసి సర్వే నిర్వహించి ఆ భూములపై నిగ్గు తేల్చాలన్నారు. అల్లి బుల్లి మాటలు నమ్మి మాపై గిరిజనుల చేత మాట్లాడించి, సోషల్ మీడియా లో పోస్టులు పెట్టడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు ,ఎల్లశ్రీ జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**దగదర్తి, మార్చి 4, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతమైన కొత్తపల్లి కౌరుగుంట గ్రామంలో మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశానుసారం దగదర్తి మండలం కొత్తపల్లికౌరుగుంట గ్రామ పంచాయతీలోని అంబటి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలు దేశం పార్టీ కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి కొత్తపల్లి కౌరుగుంట గ్రామ పంచాయతీలోని సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమండలో మండల నాయకులు గ్రామ నాయకులు రామ్మూర్తి, దొడ్ల దయాకర్, నగళ్ళ సునీల్, ఆనంద్‌పాల్, తిరుపతి, మందా శీనయ్య, వట్టికా శీనయ్య, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ సిబ్బందికి ఎల్లవేళలా అండగా ఉంటా



**కావలిరూరల్, మార్చి4 ప్రభాతవార్త** ఒక సమయమంటూ లేకుండా రాత్రి, పగలూ కష్ట పడే విద్యుత్‌శాఖ సిబ్బందికి ఎల్లవేళలా అం డగా ఉంటానని కావలి రూరల్ మండలం విద్యుత్‌శాఖ ఏఈ చేజర్ల శ్రీనివాసులురెడ్డి తెలియచేశారు. లైన్‌మాన్ దివస్ కార్యక్రమం సందర్భంగా కావలి రూరల్‌మండలం విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం లైన్‌మాన్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లైన్‌మాన్‌లకు కిట్లు, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది. ఏఈ చేజర్ల శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. విద్యుత్ సిబ్బంది ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలియచేశారు. అనంతరం లైన్‌మాన్‌లకు తగిన సూచనలు, సలహాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇంజనీర్ కళ్యాణచక్రవర్తి, లైన్‌మాన్‌లు, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్టు నిర్వాహకుడు అరెస్ట్



**బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త:** బోగోలు మండలం ఎస్విపాలెం గ్రామంలో మంగళవారం జిల్లా ఉన్నతదికారుల ఆదేశాల మేరకు ఎస్విపాలెం గ్రామంలో అనదికారికంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న రామలింగం నాగార్జున అనే వ్యక్తి నుండి 58 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు కావలి ఎక్స్ యిజ్ ప్రొభిషన్ సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ దాడులలలో కావలి, నెల్లూరు, ఎస్ఐలు దేవిక, ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు.

## నంది వాహనం బహుకరించిన యస్ వి పాలెం మాజి సర్పంచ్ కట్టిపల్లి భవాని సింహాద్రి




**బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త** మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోగోలు మండలం యస్ వి పాలెం గ్రామంలోని శివా లయం (విఘ్నే శ్వరాలయం)నకు యస్ వి పాలెం మాజి సర్పంచ్ మరియు మాజి రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ మెంబరు కట్టి పల్లి భవాని డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు దంపతులు రూ 1,70,000 విలువ గల కంచు నంది వాహనం బహుకరించారు ఈ సందర్భంగా భవాని సింహాద్రి దంపతులు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు శివాలయం నకు నంది వాహనం బహుకరించే భాగ్యం దొరికిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అన్నంగి బలరామయ్య ఇష్టాటి చెంచురెడ్డి ,మాజి సర్పంచ్ అన్నంగి నాగమ్మ శేషయ్యలు రామలింగం నాగార్జున రెడ్డి, అన్నంగి వెంకటరమణయ్య అన్నంగి సుబ్బారావు గోల్ల హరి బాబు, పొంగులూరు అశోక్, గ్రామ పెద్దలు పొగడం దనంజయ్య, రాజు నాగేశ్వర రావు, సారా శివకృష్ణ ,ద్వారం వెంకట రమణయ్య, మీసాల గోపి ,పొగడం వినయ్ ,పాకనాటి విజయ్, మర్రి చంద్రమోళి మీసాల మధు తదితరులు పోల్గొన్నారు.

## రవాణా శాఖ విధి విధానాలు పాటించాలి




**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** కోవూరు పోలీ స్‌స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన చోదకులు, కార్లు, ఆటోలు నడిపే వారు తప్పనిసరిగా రవాణా శాఖ సూ చించిన విధి విధానాలు పాటించాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. కోవూరులోని ఇనమడుగు సెంటర్‌లో మంగళవారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని ట్రైనీ డీఎస్పీ శివప్రియతో కలిసి చేపట్టారు. మాట్లాడుతూ వాహన చోదకులు వారి వారి వాహనంలో సరైన పత్రాలతో పాటు వేగ నియంత్రణ పాటించాలన్నారు. అదేవిధంగా కోర్టు ఆదేశాల ప్రకారం మార్చి 1వ తేది నుంచి రవాణా శాఖకు సంబంధించి చలానా ల మొత్తం భారీగా పెంచారన్నారు. తప్పనిసరిగా ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించాలన్నారు. లేనిపక్షంలో వెయ్యి రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా మోటార్ సైకిళ్లు, వింత వింత శబ్దాలతో సైరెన్లు ఏర్పాటుచేసుకోవడం, ఆటో డ్రైవర్లు మితిమీరిన వేగంతో ప్రయాణించడం వంటివి నిషేదమన్నారు. అటు వంటి వారిపై చలానాలు విధించడం జరుగుతుందన్నారు. ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు ఉన్నారు.

## యజమాని మందలించారాని పనిమనిషి ఆత్మహత్య



**బిట్రగుంట మార్చి 4 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మి పురం గ్రామంలో మంగళవారం బిజ్జం వెంకారెడ్డి ఇంట్లో పనిచేసే శాంతమ్మ (50)అనే మహిళ అనుమానస్థితి లో ఆత్మహత్య కు పాల్పడిందని బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ వెల్లడించారు. శాంతమ్మ సుమారు ఏడాది క్రితం వెంకారెడ్డి ఇంట్లో ఆలనాపాలన చూసేందుకు చేరిందా న్నారు. అయితే ఇంట్లో విలువకల్గిన వస్తువులు కనిపించక పోవడంతో యజమాని మండలించినందున ఆత్మహత్య కు పాల్పడిందని అనుమానం రావటంతో మృతదేహాన్ని శవ పరీక్షకు పంపి మృతురాలి వివరాలకోసం విచారణ చేపడు తున్నట్లు అయన పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు




**వింజమూరు, మార్చి 4, ప్రభాతవార్త** వింజమూరు మండల పరిషత్ కార్యా లయ ప్రహరి పక్కన ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ ఇంటి నిర్మా ణాన్ని మంగళవారం తహాశీల్దార్ హమీద్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పె క్టర్ ఇమ్రాన్ ఖాన్ వీఆర్వో బి.తిరు పతయ్య, కే.రమణయ్యలు నిర్మాణ పను లను అడ్డుకున్నారు. సంఘన స్థలానికి వెళ్లి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ భూమి ప్రభుత్వ భూమి అని, ఇందులో ఎవరైనా ప్రవేశించిన చట్టరీత్యా శిక్షార్హులని తెలిపారు.

## పంచాయితి కార్యదర్శులకు హరితరాయబారులకు శిక్షణ

**కావలి రూరల్, మార్చి 4 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామపంచాయితిలోని చెత్త నుండి సంపద తయారీకేంద్రంనందు మంగళవారం గుడ్లూరు మండల పంచాయితీ కార్యదర్శులకు, హరితరాయబారులకు చెత్తనుండి సంపద తయారీకి సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమానికి కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్ శ్రీదేవి పాల్గొని తగిన సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాలలో ప్రతి ఇంటినుండి చెత్తను ఏవిధంగా సేకరించాలి, సేకరించిన చెత్తను, చెత్తనుండి సంపద తయారీకేంద్రాలలో ఏ విధంగా వేరు చేసి దానిని కంపోస్ట్ ఎరువులుగా మార్చి దానిని అమ్మడంద్వారా గ్రామపంచాయితీలకు అదనపు వనరులను ఏ విధంగా సమకూర్చుకోవచ్చు అనే దానిగురించి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి మండల ఇన్‌చార్జి విస్తరణాధికారి షేక్.అబ్దుల్‌సమద్, గుడ్లూరు మండల విస్తరణాధికారి, పంచాయితి కార్యదర్శులు, హరితరాయబారులు, మన్నంగిదిన్నె పంచాయితి సర్పంచ్ చలంచర్ల ప్రభాకర్‌రెడ్డి, పంచాయితి సెక్రటరి గీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిభాధితులకు రత్నమ్మ ఫౌండేషన్ సహాయం

**కావలి రూరల్, మార్చి 4 ప్రభాతవార్త** కావలి వడ్డిపాలెం కనకదుర్గమ్మ ఆలయం పక్కన నివాసముంటున్న నిరుపేదలైన వెంకటేశ్వర్లు, కోటేశ్వరిల పూరిల్లు విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ వలన దగ్ధమైన కారణంగాఆకుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రులయ్యారు.




రత్నమ్మ ఫౌండేషన్ అద్యక్షులు విశ్రాంత అధ్యాపకులు ఎంవి ప్రసాదరావు విషయం తెలుసుకుని వారి దాతృత్వంతో స్వర్గీయ రత్నమ్మ పేరుమీద బాధిత కుటుంబానికి మంగళవారం బియ్యం, నిత్యావసర వస్తువులు, వంటపాత్రలు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రత్నమ్మ ఫౌండేషన్ అద్యక్షులు ఎంవి ప్రసాద్‌రావుకు బాధితులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ అద్యక్షులు ఎంవి ప్రసాదరావు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.బాష, విశ్రాంత ప్రదానోపాధ్యాయులు అజిత్‌బాబు, విశ్రాంత ఉపతహశీల్దారు మొగల్ సిరాజ్‌బేగ్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, హ్యాపీసేవాసంస్థ అద్యక్షులు సయ్యద్ ఘనీబాష పాల్గొని బాధితకుటుంబాన్ని ఓదార్చి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది.

## మిరప పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారి

దగదర్తి, మార్చి 4, ప్రభాతవార్త దగదర్తి మండలం నారాయణపురం గ్రామంలో మిరప పంటలను ఉద్యాన అధికారి ఎం . సుధమయి మంగళవారం సందర్శించారు. నల్లతామర పురుగు, నల్లిని గమణించారు. ఎక్కువగా రసాయన ఎరువులు పిచికారి చేయడం వల్ల వీటి ఉధృతి ఎక్కువఅవుతుంది.నల్లి పురుగులు పూత, కాయ



ఏర్పడే దశలో తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. అయితే, తామర పురుగులు మాత్రం మొక్క ఎదిగే దశలో నష్టం కలిగిస్తాయన్నారు. మిరపలో లీఫ్ కర్ల్ వైరస్ వ్యాప్తికి వాహకాలుగా ఉంటాయి. ఈ పురుగులును తొలి దశలోనే నియంత్రించకపోతే పంట మొత్తం నాశనం అవుతుంది. నల్ల తామర పురుగులు ఎటువంటి మందులుకి తగదు. వాటి నియంత్రణకు వేపనూనె లేదా గానుగ నూనె పిచికారి చేయాలి. లీటర్ నీటికి అజాడిరాక్టిన్ 10000 పీపీఎం ను 3 ఎంఎల్ కలిపి పిచికారి చేయాలి. నీలం, పసుపు జిగురు అట్టలు ఎకరాకు 15 నుండి 25 అట్టలు అమర్చడం వలన తెల్లదోమ, తామర పురుగు యొక్క ఉధృతిని తగ్గిస్తాయి. తామర పురుగు నివారణకు లీటరు నీటికి థయోమెథాక్సామ్ 25 శాతం డబ్ల్యూజీ, 0.5 మి.లీ లేదా ఫిప్రోనిల్ 1.5-2 గ్రాములు లేదా స్పినోసాడ్ 0.3 లేదా అసెటామాప్రిడ్ 0.2- 0.3 మిలీ. మార్చి మార్చి పిచికారి చేయాలి. నల్లి (కింద ముడత) నివారణకు హెక్సిథియాజోక్స్ 5.45 శాతం ఈసీ 08-1 మి.లీ లేదా ప్రోపర్ గైట్ 57 శాతం ఈసీ 3మి.లీ లేదా స్పైరోమేసిఫిన్ లేదా టోల్ఫీన్ సైరాడ్ 0.3 మి.లీ లేదా ఫెన్‌ప్రోపాత్రిన్ 30 శాతం ఈసీ 0.5 మి.లీ లేదా ప్రోపర్ గైట్ 2మి.లీ మందులను మార్చి మార్చి పిచికారి చేయాలని తెలిపారు. ఆమెతో పాటు సిబ్బంది రైతులు ఉన్నారు.

## లైన్‌మెన్‌ల సేవలు ప్రశంసనీయం

దగదర్తి, మార్చి 4, ప్రభాతవార్త మండల కేంద్రమైన దగదర్తి సెక్షన్ కార్యాలయంలో లైన్‌మాన్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యుత్ సేవల నిరంతర కొనసాగింపులో లైన్‌మెన్‌లు పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ ఈ వేడుకను నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ఏఈ షేక్ దస్తగిరి, డిప్యూటీ ఈఈ, ఓఎస్‌డీ అల్లూరు, ఏఈ,ఓ,అల్లూరు టౌన్, ఏఈ,ఓ,అల్లూరు రూరల్స్, ఏఈ,ఓ,బోగోలు, జేఈ,ఓఎస్‌డీ అల్లూరు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు లైన్‌మెన్‌ల కృషిని ప్రశంసిస్తూ వారి సేవల వల్ల సామాజిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పటుతుందన్నారు. దగదర్తి ఏఈ దస్తగిరి మాట్లాడుతూ కష్టతరమైన పరిస్థితుల్లో పనిచేస్తూ ప్రజలకు అద్భుతమైన సేవలను అందిస్తున్నందుకు లైన్‌మెన్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. లైన్‌మెన్‌లు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలను అందిస్తున్నారని, అత్యవసర పరిస్థితిల్లో పగలు రాత్రి సంబంధం లేకుండా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్‌లకు మరింత ప్రోత్సాహం కల్పిస్తూ ప్రతి సిబ్బందికి ఏఈ దస్తగిరి కటింగ్ ప్లెయిర్లు, టెస్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు, లైన్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖచ్చితమైన పరీక్షలు నిర్వహించాలి

**నెల్లూరు, మార్చి 4, ప్రభాతవార్త-వైద్యం** క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలను ఖచ్చితత్వంగా నిర్వహించాలని జి ల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి షేక్ ఖాదర్ వల్లి సూచించారు. మంగళవారం నగరంలోని సం తపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో అడిషనల్ డిఎంహెచ్ఓ, ఎస్కే ఖా



దర్ వలి జిల్లా మలేరియా అధికారి ఇ.హుసేన్మ్మ, కే.స హన ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలోని అందరూ ల్యాబ్ టెక్నీషియన్‌కు సమీక్షా సమావేశం నిర్వహజంచారు. ఈ సమావేశంలో నిర్ధేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడి షనల్ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలను ఖచ్చితంగా నిర్వహించి నిర్దేశిత లక్ష్యాల ప్రకారం నిశ్చయ్ పోర్టల్లో పొందు పరచాలని తెలియజేశారు. సమీక్ష సమావేశానికి అందరూ ల్యాబ్ టెక్నీ షియన్ నిర్ణీత సమయానికి హాజరు కావాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుస్సేనమ్మ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ అందరూ నిర్ధేశించిన లక్ష్యాల ప్రకారం రక్త నమూనాలు సేకరించి సరియైన ఫలితాలను సకాలంలో అందజేయాలని తెలియజేశారు. ఈ నెలలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. లక్ష్యాలు సాధించే క్రమంలో వైద్యాధికారులకు తెలియజేసి తగుచర్యలు తీసుకోవాలని తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చికెన్ గునియా అనుమానిత కేసులు ప్రబలు తున్న కారణంగా ఏఎన్ఎంలు లార్వా సర్వే ఖచ్చితంగా నిర్వహించాలని తెలియజేశారు. జిల్లా గణాంక అధికారి సహనా మాట్లాడుతూ హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో ల్యాబ్ టెక్నీషియన్ నిర్వహించిన పరీక్షలనుసరియైన పద్దతులతో నమోదు చేయాల్సిందిగా తెలియజేశారు. ఏఎంఓ నెల్లూరు జిల్లాల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళ.. అంధమైన మహిళ అంశంపై అవగాహన కార్యక్రమం

**వింజమూరు, మార్చి 4, ప్రభాతవార్త** ఆరోగ్యవంతమైన మహిళ అంధమైన మ హిళగా తయారు కావడానికి తాను తీసుకుని ఆహారంపై ఆధారపడి ఉందని ఐసీడీఎస్ సీడీ పీఓ పద్మజ కుమారి తెలిపారు. మంగళ వా రం మండలంలోని చాకలి కొండ గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రం లో పోషకాహార వా రోత్స వాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో




ఆమె పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడు తూ మహిళలు గర్భవతులు పిల్లలు పౌష్టి కా హారాలైన రాగులు, సజ్జలు జొన్నలు, కొర్రలు తదితర పదార్థాలను తీసుకోవాల న్నారు. అలాగే వారానికి ఒకసారైన మునగాకును తెలుసుకుని జాగ్రత్తగా పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను తెలుసుకుని జాగ్రత్తగా పాటించాలన్నారు. చౌకగా దొరికే వస్తువులను మన ఇంట్లోనే తయారు చేసుకుని తీసుకున్నట్లయితే పోషక పదార్థాలు ఎక్కువగా లభ్యమవుతాయని తెలిపారు. అలాగే పోషకాహార లోపం లేకుండా తగిన జాగ్రత్తలు వహించి మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కుటుంబ ఆరోగ్యం కూడా బా గుంటుందన్నారు. బయట బజారులో దొరికే నూడిల్స్ ఫ్రైడే రస్ ఇలాంటి పదార్థాలకు పిల్లల్ని పోనీయకుండా ఉండాలన్నారు. అదే విధంగా మన ఇంటి ఆవరణలో పెరటి తోట పెంచుకున్నట్లయితే రసా యనిక ఎరువులు లేకుండా సేంద్రియ ఎరువులతో పండించుకోవచ్చని దాని వల్ల పోషక విలువలు అధికంగా కలిగిన నాణ్యమైన పంట వస్తుందని దాంతో ఆరోగ్యం సలక్షణంగా ఉంటుం దన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని పెద్దలు చెప్పినట్లు మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షకీలా అంగన్‌వాడీ కార్యకర్తలు ధనమ్మ, టి.ధనమ్మ, శ్రీదేవి, కేశమ్మ, సుహాసిని, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆయాపై విచారణ చేపట్టిన సీడీపీవో



కోవూరు, మార్చి4ప్రభాతవార్త:కోవూరు మండలం పో తిరెడ్డి పాలెం గ్రామంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న ఎం. రమణమ్మ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మద్యం సేవించి గత రెండు రోజులుగా నానాయాగీ చేస్తుందని, దీనిపై మంగళవారం కేంద్రం పరిధిలోని తల్లుల సమక్షంలో సీడీపీవో జ్యోతి విచారణ చేపట్టారు. గతంలో కూడా రమణమ్మ విధి నిర్వహణలో ఇదే విధం గాప్రవర్తించినా ఇక ఎప్పుడూ తాను ఇటువంటి కార్యక్రమాలు చేయనని చెప్పడంతో వదిలేశామని, ప్రస్తుతం మరలా సోమ వారం విధులకు తాగి వచ్చి ఇష్టానుసారంగా మాట్లాడడమే కాకుండా నానా గంధరగోళం చేసిందన్నారు. దీనికి సంబంధించి పూర్తి నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళా త్మన్నారు. విధినిర్వహణలో అంగన్‌వాడీలో పనిచేసేవారు ఎవరైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కేంద్రం పరిధిలోని తల్లుల నుంచి అంగన్‌వాడీ ఆయాకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు. ఐసీడీఎస్ సూప ర్‌వైజర్ ప్రసన్న లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త శ్రావణి, తల్లులు ఉన్నారు.

## పేదలకు అన్నదానం




**కావలి రూరల్, మార్చి 4 ప్రభాతవార్త** కావలి పట్టణం వెంగళరా వునగర్‌లోని సురేష్ క్యాటరింగ్ నిర్వాహకులు యండ్లూరి సురేష్‌బాబు తండ్రి స్వర్గీయ యండ్లూరి సుబ్బానాయుడు ఐదవ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం పెంకులఫ్యాక్టరి చెరువుకట్ట గిరిజనకాలనీలోని నిరుపేదలకు సంయుక్తసేవాసంస్థ ద్వారా మంగళవారం అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. యండ్లూరి సురేష్‌బాబు తండ్రి జ్ఞాపకార్థంగా గిరిజనకాలనీలోని నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. వారికి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియచేశారు. స్వర్గీయ యండ్లూరి సుబ్బానాయుడు పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని భగ వంతుడిని కోరారు.దాత యండ్లూరి సురేష్‌బాబు, యండ్లూరి లలిత్‌కుమార్, దాత కుటుంబసభ్యులు మహేష్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చీకవోలులో పొలం పిలుస్తోంది

**సైదాపురం, మార్చి 4, ప్రభాతవార్త** మండల పరిధిలోని చీక వోలు గ్రామంలో మండల వ్యవసాయ శాఖాధికారిణి హై మావతి మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతు లు వేసిన వరి పంటలను ఆమె పరిశీలించి వరి పంటపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సైదాపురంలోని వ్యవ సాయ శాఖ కార్యాలయంలో మండలంలో ఉన్న వ్యవసాయసహాయ కుల కు వరిధాన్యం కొనుగోలు కేంద్రంపై అవగాహన కల్పించారు.




## ఎస్ఈఐఎల్ ఎనర్జీలో భద్రతకు పెద్దపీట

ముత్తుకూరు, మార్చి 4, ప్రభాతవార్త భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ నేడు 54వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా "విక్షిత్ భారత్‌కు భద్రత, శ్రేయస్సు చాలా కీలకం" అనే ఇతివృత్తాన్ని ప్రతిధ్వనిస్తూ, భద్రత, శ్రేయస్సు పట్ల తన నిబద్ధతను పున రుద్ఘాటించింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఓ అండ్ ఎం హెడ్ సునీల్ కుమార్ గుప్తా, ఎస్ఈఐఎల్‌లో భద్రత అత్యంత




ముఖ్య మైనదని, అందరికీ సురక్షితమైన కార్యస్థలం అందించడానికి మేము కృషి చేస్తున్నామని నొక్కి చెప్పారు. భద్రత అంశంపై ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేసారు. విభాగాధిపతులు (హెచ్ఓడిలు), ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్బావ దినోత్సవానికి తరలిరండి

### జనసేన మండలాధ్యక్షులు మాదవ్



**బుచ్చి మార్చి 4 ప్రభాతవార్త** కలిసి నడిచి జ నసైనికులు సగర్వంగా వేడుక చేసుకుందాం రం డి, 14న పిఠాపురం నియోజకర్గంలో చిత్రాడ ఆవిర్బావ ఉత్సవంకు మండల జనసేన కార్యకర్తలు, నాయ కులు తరలిరావాలని జనసేన మండలాధ్యక్షులు దేవూరు మాదవ్‌రావు పిలుపు నిచ్చారు.మంగళవారం పోస్టర్లు విడుదల చేసిన సందర్భంగా ఆయన మా ట్లాడుతు పది సంవత్సరాల పాటు సామాన్య ప్రజలకు సమస్యల గొంతుకు తానై ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ గత సంవత్సరం ఆవిర్బావ సభలో ఈ సారి గెలిచి ఆవిర్బావ వేడుక చేసుకుందాం అని అన్నారు. అన్నట్టే వందశాతం స్టైకింగ్ రేటుతో యావత్ భారత దేశం గర్వించ దగ్గ స్దాయిలో సాధించిన విజయ వేడుకలలో జనసేన శ్రేణులన్నీ భాగస్వాములు కావల్సిందిగా పిలుపునిచ్చారు. మననేత పవన్ కల్యాణ్‌ని గెలిపించిన పిఠాపురంలో అభివృద్ది చూసిన ప్రతి గడప సాదరంగా ఆహ్వానం పలుకుతోంది. అందరం కలిసి ఈ కార్యక్రమానికి వెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. మండల ఉపాధ్యక్షులు టి.ప్రసాద్, ప్రధాన కార్య దర్శులు పి.సురేష్ వి సాయి, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రపంచం ఊబకాయ దినోత్సవం

**వింజమూరు, మార్చి 4, ప్రభాతవార్త** ప్రపంచ ఊబ కాయ నివారణ దినోత్సవ సందర్భంగా స్థానిక మా శిలామణి వైద్యశాలలో అవగాహన కార్యక్ర మా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విశ్రాంత డీ ఎం అ ండ్ హె చ్ ఓ కే.మాశిలామణి హాజరై మాట్లాడుతూ ఊబ కా



యానికి ఉన్న కారణాలను వివరించారు. ఊబ కా యం శరీరాకృతి సంబంధించిందే కాకుండా అ దొక సంక్లిష్ట సమస్య అన్నారు. ఆరోగ్యాన్ని దెబ్బతీసే స్థాయిలో శరీరంలో కొవ్వు పడటం దాంతో మధుమేహం అధిక రక్తపోటు క్యాన్సర్లు వంటి సాంక్రమేతర జబ్బులను తెచ్చి పెట్టడమే కాకుండా ప్రత్యేకించి ఊబకాయం ఒక జబ్బని ఆయన అన్నారు. ఇది ఒక సారి వచ్చిందంటే దీర్ఘకాలికంగా ఉండిపోతుంది. తాత్కాలికంగా తగ్గిన తగిన జాగ్రత్తలు తీసుకోకపోయినట్లయితే మళ్లీ మళ్లీ వస్తుందన్నారు. అందుకే ముందు నుంచే దీన్ని నివారించుకోవడం బరువు పెరిగితే తగ్గించుకోవడం చేయాలన్నారు. ఆహారపు అలవాట్లు హార్మోన్ల మార్పులు ముఖ్యంగా కారణమన్నారు. పండి పదార్థాలు తీపి కొవ్వు జింక్ ఫుడ్లు ఎక్కువగా తినడం శారీరక శ్రమ తగ్గడం బద్దంక మానసిక ఒత్తిడి నిద్రలేమి వంటివి ఎన్నో ఊబకాయానికి దారి తీస్తాయి అన్నారు. అలాగే కారణాలను గుర్తిస్తే పాటించాల్సిన జాగ్రత్తలు తెలిస్తే తగ్గించుకోవడం తేలికవుతుందన్నారు. ఊబకాయిన్ని తగ్గించుకోవడంలో జీవనశైలి మార్పులకే మొదట ప్రాధాన్యం అన్నారు. ఇది ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి కాకుండా నివారణకు ఉపయోగపడ తాయ న్నారు. పండి పదార్థాలు కొవ్వులు వేపుళ్లు తగ్గించుకోవాలని ప్రోటీన్ మోతాదు పెంచుకోవాలన్నారు. జీవనశైలి మార్పులతో బరువుతగ్గకపోతే మందులు అవసరం అవుతాయన్నారు. చికిత్సలు కూడా ఉన్నాయ న్నారు. ఎండోస్కోపిక్ పద్దతుల్లో జీర్ణా శయంలో బెలూన్ అమర్చడం జీర్ణాశయంలో కొంత భాగాన్ని కుట్టి సైజు తగ్గిచడం చేస్తారన్నారు.శస్త్ర చికిత్స పద్దతుల్లో జీర్ణాశయం పేగులో కొంత భాగాన్ని తొలగించడం మేలు చేస్తాయని తెలిపారు. ఒకటి రెండు దశలో ఊబకాయకలవారిని ఎండోస్కోపిక్ చికిత్సలువ్యాధిగ్రస్త ఊబకాయినిక సర్జరీమంచి అవ కాశాలుగా చెప్పుకో వచ్చన్నారు. కాబట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు జింక్ ఫుడ్లను పూర్తిగా మా నేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, పీఆర్ఓ హెప్సిబా, దీనా, కీర్తన, శాంతి, మల్లిఖార్జున, సుజిత్, శాలిని, తిరుమలేశు తదితరులు ఉన్నారు.


## గ్రామ పంచాయతి కార్యాలయము, పడుగుపాడు, కోవూరు మండలం

**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా**

ఆర్.ఓ.సి.నెం.01/2025 తేది. 01.03.2025

### టెండరు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలము, పడుగుపాడు గ్రామ పంచాయితీ 2025-2026 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన వస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరుబడుచున్నవి. టెండర్లులో పాల్గొనదలచిన వారు తేది 10.03.2025, సోమవారం ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 3-00 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరుకాబడిన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారము ఆయా ఐటముల ఎదురుగా చూపిన ధరావత్తులు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయువేళలలో తెలుపబడును

| వ.నెం | టెండరు వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1. | తేది.01.04.2025 నుండి 31.03.2026 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వాహణకు ప్రతి నిత్యం (33) ముప్పై మూడు మందిని, శానిటేషన్ మేస్త్రీగా ఒకరు (1), వీధి విద్యుత్ దీపముల నిర్వహణ (2) ఇద్దరు మరియు హెల్పర్లు (1) ఒక్కరు, కంప్యూటర్ ఆపరేటర్ (1) ఒకరు, ట్రాక్టర్ డ్రైవర్ పోస్ట్ (2) ఇద్దరు మరియు పి.డబ్ల్యు. యస్. స్కీము ఆపరేటర్లు (7) ఏడు మంది చొప్పున మొత్తం (47) నలభై ఏడు మందిని సరఫరా చేయుటకు కాంట్రాక్టు పద్ధతిలో కాంట్రాక్టర్ల నుండి టెండర్లు దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది (షరతులు వర్తించును). GO MS NO.551, Dt: 27.03.1999 మరియు GO MS NO.57, Dt: 13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను. | 2000 |
| 2. | 2025-2026 సం॥నకు మోటారు రీవైండింగ్ మరియు రిపేర్లు చేయుటకు (అనుభవంగల మెకానిక్ ల వారిచే) | 200 |
| 3. | 2025-2026 సం॥నకు ప్రజారోగ్యం సిబ్బందికి అవసరమగు బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఫినాయిల్, పురికొస, గడలు, టెంకాయపుల్లల చీపర్లు మరియు పారిశుద్ధ్య వస్తువుల విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు | |
| 4. | 2025-2026 సం॥నకు పి.డబ్ల్యు. ఎస్ స్కీమ్ విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు | 200 |
| 5. | 2025-2026 సం॥నకు గ్రామ పంచాయతీకి అవసరమగు ఎల్.ఎఫ్. బుక్స్ అండ్ ఫారమ్స్ అండ్ స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట. | 200 |
| 6. | 2025-2026 సం॥నకు పి.డబ్ల్యు.యస్. స్కీము మోటార్లకు మరియు యల్.ఇ.డి లైట్లకు సంబంధించిన కరెంటు సామాన్లు దఫాలు వారిగా సప్లయి చేయుటకు. | 200 |
| 7. | 2025-2026 సం॥నకు గానూ పడుగుపాడు గ్రామ పంచాయతీ ఏరియాలలో సంచరించుచున్న పందులను /కోతులను దఫాలు వారిగా పట్టుకొనుటకు. | 200 |
| 8. | 2025-2026 సం॥నకు సంబందించిన పాత ఇనప సామాన్లు, మరియు ఇతర సామాన్లు వేలం పద్ధతి ద్వారా కొనుగోలు చేయుటకు. | 200 |
| 9. | 2025-2026 సం॥నకు గానూ పారిశుధ్య సిబ్బందికి యూనిఫార్మ్, కొబ్బరినూనె, సబ్బులు, టవల్లు, చెప్పులు మరియు ఇతరములను దఫాలు వారిగా సప్లయి చేయుటకు. | 200 |

**సం/- వి.హజరత్ బాబు**
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి పడుగుపాడు


## లైన్‌మెన్‌లే నిజమైన హీరోలు



కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్‌లే నిజమైన హీరోలని, ప్రకృతి విపత్తు సమయాల్లో రాత్రింభవళ్ల కష్టపడి రికార్డు సమయాల్లో విద్యుత్ పునరుద్దరించడంతో లైన్‌మెన్‌లే కీలకపాత్ర పో షిస్తారని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్ చౌదరి అన్నారు. మార్చి 4వ తేది జాతీయ లైన్‌మెన్ దివస్ సందర్భాన్ని పురస్కరించుకుని కోవూరు డివిజ నల్ పరిధిలోని విద్యుత్ లైన్‌మెన్‌ల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్‌మెన్‌లు చేస్తున్న కష్టానికి వెల కట్టలే మన్నారు. వర్షం వచ్చినా, ఎండ, తుఫాన్ వచ్చినా వారు సేవలు మాత్రం నిరాటంకంగా చేపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా లైన్‌మెన్లు డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్లును కూడా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుసూ దన్‌రెడ్డి, సతీష్, సురేంద్ర, వెంకటేశ్వర్లు, డివిజన్ పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు , తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**కోవూరు, మార్చి 4 ప్రభాత వార్త** :నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి మొదటి వారంలో నిర్వహిం చిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ టెక్ ఫెస్టివ ల్‌లో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఎన్. సుధాకర్‌రెడ్డి తెలి పారు. ఈ మేరకు మంగళవారం కళాశాల




ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన బీటెక్ విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో పాల్గొని ద్వీతీయ స్థానం కైవసం చేసుకున్నారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యా ర్థులకు క్రీడల పట్ల కూడా ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్‌కుమార్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, విద్యార్థులు ఉన్నారు.

## ఎన్‌సీడీ సీడీ సర్వేలను మరింత వేగవంతం చేయాలి

కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న ఎన్ సీడీసీడీ సర్వే లను మరింత వేగవంతం చేయాలని జల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వరి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే సంద ర్భం గా పలు



విషయాలపై ఆమె ఆశా కార్యకర్తలకు అవ గాహన కల్పించారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా క్రమం తప్పకుండా టీకాలు వసే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గర్భవతుల్లో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికి పౌష్టికాహారంపై అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే కాన్పు కష్టమవుతుందనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. అనంతరం ఎంసీబీ కార్డును ఏ విధంగా తయారు చేయాలన్నది వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్‌లు పలు సూచనలు చేశారు.

## ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

మనుబోలు మార్చి 4 ప్రభాతవార్త మనుబోలు మండలంలోని పిడూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగ పిల్లలు,తల్లులను సమావేశ పరచి వారికి పౌష్టికాహారం గురించి మరియు బాల్య వివాహాల గురించి తెలియ



పరచటం జరి గింది.అనంతరం పిల్లల చేత యోగ కార్యక్ర మా న్ని నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సిహెచ్ రమణమ్మ, హెచ్ఎం నళిని,అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25 సంవత్సరాలుగా బహుమతులను ఇస్తున్న ఎన్నారై



**లింగసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త :** విద్యార్థులు భాగా చదువుకొని లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉన్నత శి ఖరాలకు చేరుకోవాలని ప్రవాసాంధ్రు డు,పాఠశాల పూర్వవిద్యార్థి కదిరి పార్థ సారధి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం కమ్మిశెట్టి రామయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన నీలకంఠ శాస్త్రి మెమోరియల్ మెరిట్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2000-01 సంవత్సరం నుండి తనకు చదువు చెప్పిన గణిత ఉపాధ్యాయుడు నీలకంఠ శాస్త్రి పేరు మీదుగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని పార్థసారధి అందజేస్తున్నారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పటికి మర్చిపోకూడదని విద్యార్థులకు తెలియజేశారు. కష్టపడి చదివితే ఏమైనా సాధించవచ్చు. పోటీతత్వంతో చదివినప్పుడే మెరుగైన ఫలితాలతో పాటు, తాను అనుకున్న లక్ష్యంవైపు అడుగులు వేసే అవకాశం వస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు మాధవరావు మాట్లాడుతూ పార్థసారధి గురువు గారైన నీలంకఠ శాస్త్రి పేరు మీదుగా 25 సంవత్సరాల నుండి అవార్డులు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. తల్లిదండ్రుల పేరు మీదగాని, తన పేరు మీద గాని, అవార్డులు ఇచ్చే పరిస్థితి చూస్తున్నాం కానీ పార్థసారధి తన గురువు పేరు మీద అవార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని, వారు చెప్పే మాటలను తీసుకుని తమ లక్ష్యం వైపు అడుగులు వేసేలా చదువులు కొనసాగించాలన్నారు. అనంతరం గత విద్యాసంవత్సరంలో మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల్లో రాణించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కదిరి వెంకటరావు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి 7500, రెండవ బహుమతి రూ.5వేలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల హెచ్ఎం కే.సూర్య ప్రకాశరావు, ఉపాధ్యాయులు ఎం.కొండయ్య, కే.ప్రభాకర్, కే.వెంకటేశ్వర్లు, కదిరి నరసింహారావు, పాఠశాల పూర్వ విద్యార్థి కదిరి వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

### అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 4 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందు కున్న స్థానిక సమస్యలకు నిర్దే శించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయిం చనున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకున్నా మని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి అసెస్మెంట్ నెంబర్లలో చిన్నపాటి సవరణలు, మార్పు, చేర్పులను గురించి ఎక్కువగా వినతులు అందుకున్నామని వెల్లడించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సం బంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందు కున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్-9, హౌసింగ్-17, టౌన్ ప్లానింగ్-9, రెవెన్యూ-1, పబ్లిక్ హెల్త్-4, డి.ఈ.ఓ-1, మొత్తం 41 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిపై సమీక్ష



**అనంతసాగరం, మార్చి4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఒ ఐజాక్ప్రవీణ్ మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్వే మండల టీమ్తో మాట్లాడుతూ పి4 సర్వే, వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేలను త్వరగా పూర్తిచేయాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా అన్ని చోట్ల తాగునీటికి సంబంధించి బోర్లు అన్ని పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ కొలను పైపు కల్వర్టు పనులు పరిశీలన



**ఉదయగిరి, మార్చి 4, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని గ్రామ కొలను ట్యాంకు బండ్ వైపు కల్వర్టు పనులను ఉదయగిరి జలవనరుల శాఖ ఏఈ చంద్రమౌళి పరిశీలించారు. గ్రామ కొలను ఆధునీకరణ పనులలో భాగంగా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ కొలనులోని పూడిక తీత పనులను చేపట్టేందుకు ముందస్తుగా నీరును బయటకి పంపించేందుకు ఈ కల్వర్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## భారీ మెజార్టీతో గెలుపొందిన ఆలపాటి

### - అభినందించిన పోలంరెడ్డి



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేసిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ 82319 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ మేరకు ఆయనను ఆంధ్ర ప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్రెడ్డి ప్రత్యేకంగా కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు కృషిచేయాలి



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :**కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్తను తరలించే విషయంలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తడి చెత్త, పొడి చెత్త రూపంలో వాటిని సేకరించాలన్నారు. పంచాయతీలో పారిశుధ్య విషయంలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పంచాయతీ కార్యదర్శులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చిన వివిధ రకాల సర్వేలను మరింత వేగవంతం చేసి సకాలంలో వాటిని పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

## మహిళా ఉద్యోగుల క్రీడోత్సవాలు విజయవంతం చేయాలి



**కోవూరు, మార్చి 4 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ఎన్జీవో సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 6,7 తేదీల్లో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించే మహిళా ఉద్యోగుల క్రీడోత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కన్వీనర్ ఎల్. నవోదయ, జిల్లా చైర్పర్సన్ యు. చిన్నమ్మలు మంగళవారం పంచాయతీ రాజ్ డీఈ మోహన్రావుకు క్రీడోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గత 18 సంవత్సరాలుగా జిల్లాలోని మహిళా ఉద్యోగులకు మూడు రోజుల పాటు ఆటలు, పాటల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే మహిళా ఉద్యోగులకు 6,7 తేదీల్లో ప్రత్యేక క్యాజువల్ లీవ్ కూడా అందజేశారన్నారు. అందరూ పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలన్నారు.

## నలపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొండ్లపూడి



**ఇందుకూరుపేట, మార్చి4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ వైసీపీ ఇంటలెక్చువల్ ఫోర్ విభాగ అధ్యక్షు ృడిగా కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డిని నియమించిన సందర్భంగా మాజీ మంత్రి వర్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి విజయ్కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లం వెంకిరెడ్డి, కోవూరు నియోజకవర్గ వైసీపీ ట్రేడ్యూనియన్ అధ్యక్షులు బిరదవోలు రూప్కుమార్రెడ్డి, గుమ్మ రఘురామయ్య పాల్గొన్నారు.

## సంగం మేశ్వరుని ఆలయానికి ఉత్సవ విగ్రహాల బహుకరణ



**సంగం మార్చి 4 ప్రభాతవార్త :** సంగంలోని శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన వేమా మల్లికార్జున దంపతులు 3.5 లక్షల విలువైన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహాలను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సవ విగ్రహాలను వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ఉత్సవ విగ్రహాలను దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు.

## విద్యుత్ సంస్థకు ఫిల్లర్ లైన్మ్యాన్



**నెల్లూరు, మార్చి ,4 ప్రభాతవార్త-వైద్యం :** విద్యుత్ సంస్థకు మూల స్తంభాలు లైన్మ్యాన్లేనని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ ఎలిపారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్లోని స్కాడా బిల్డింగ్ లో లైన్మ్యాన్ దినోత్సవ వేడులకను ఎం.శ్రీధర్ అట్టహాసంగా నిర్వహించారు. స్కాడా బిల్డింగ్లో లైన్మ్యాన్ దినోత్సవ సందర్భంగా టౌన్ డివిజన్ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిదిగా పాల్గొన్న జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థకు ఓఅండ్ ఎం సిబ్బంది ఫిల్లర్ లాంటి వాళ్లు అని కొనియాడారు. ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మార్చి 4వ తేదీన లైన్మ్యాన్ దినోత్సవంగా పరిగణించబడుతుందని అన్నారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాలా జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు .ఒక బ్రేక్ డౌన్ వచ్చింది అందరూ కలిసికట్టుగా పని చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. నేను ఎప్పుడు ఒకటి నమ్ముతానని ఉద్యోగి అంకితభావంతో పని చేస్తే వారి కుటుంబ వ్యవస్థ కూడా చక్కగా ఉంటుంది. ఎప్పుడైతే మనం విధి నిర్వహనలో అంకితభావంతో పనిచేయమో అప్పుడు మన కుటుంబ వ్యవస్థ కూడా బాగుండదని తెలిపారు. ఈ సందర్భంగా 12 సెక్షన్లలో ఒక్కొక్క సెక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఒకరికి ఉత్తమ సేవా పురష్కారం అందించడం జరిగింది. వీరిలో ఏకే నగర్ సెక్షన్ నుండి టి.రాజేష్ జూనియర్ లైన్ మ్యాన్ గ్రేడ్-2 బీవీ నగర్ సెక్షన్ నుండి షేక్ ఫయాజ్ భాష అసిస్టెంట్ లైన్ మ్యాన్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ సెక్షన్ నుండి కే.నరేంద్ర లైన్ మ్యాన్, డైకస్ రోడ్డు సెక్షన్ నుండి ఎస్.సుధాకర్ లైన్ మ్యాన్, టౌన్ హాల్ సెక్షన్ నుండి వై.నరసింహులు, జూనియర్ లైన్ మ్యాన్ గ్రేడ్-2 , కిసాన్ నగర్ సెక్షన్ నుంచి పి.రాజు సీనియర్ లైన్ మ్యాన్, రామ్మూర్తి నగర్ సెక్షన్ నుంచి వి.చంద్ర అసిస్టెంట్ లైన్ మ్యాన్, స్టోన్ హౌస్ పేట సెక్షన్ నుంచి పి.నాగేశ్వరరావు జూనియర్ లైన్ మ్యాన్ గ్రేడ్-2, హరనాథ్పురం సెక్షన్ నుండి సీహెచ్ సురేష్బాబు లైన్ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరపురం సెక్షన్ నుండి ఎం.నరసింహులు, జూనియర్ లైన్ మ్యాన్ గ్రేడ్ -2 రాజేంద్రనగర్ సెక్షన్ నుంచి ఎస్.శ్రీనివాసులు లైన్మ్యాన్, కోటమిట్ట సెక్షన్ నుంచి ఎస్.శివనాగబ్రహ్మ లైన్మ్యాన్లకు ఉత్తమ సేవా పురష్కారాలు అందించడం జరిగింది. తరువాత ఎస్ఈ చేత కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్, డివిజన్లోని అసిస్టెంట్ ఇంజనీర్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విఆర్ లా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు,మార్చి4 ప్రభాతవార్త-విద్య :** మంగళవారం నగరంలోని స్థానిక బివి నగర్ ఆర్విఎస్ కళ్యాణ మండపంలో విఆర్ లా కళాశాల జ్యూరిస్ ఫియాస్టా(52వ వార్షికోత్సవ వేడుకలను ) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా మదీనావాచ్స్ అధినేత, అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్ చీఫ్ జనరల్ సెక్రటరీ ఎస్కె.ఇంతియాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విఆర్ లా కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనటం సంతోషంగా ఉందని, సమాజంలో న్యాయశాస్త్రానికి, లాయర్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్నీ నూతనంగా లాయర్లుగా పట్టాలు పొందిన తరువార విద్యార్థులు న్యాయం కోసం పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యఅతిధి ఇంతియాజ్ను నిర్వాహకులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలను పరిశీలించిన కమిటీ సభ్యులు ఇంతియాజ్కు జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాపిస్టు ఆస్తుల జోలికి వస్తే చర్యలు తప్పవు



**ఉదయగిరి, మార్చి 4, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని ఏపీఎం బాపిస్టు ఆస్తుల జోలికి ఎవరైనా వస్తే చర్యలు తప్పవని క్రిస్టయన్ సోదరులు హెచ్చరించారు. ఉదయగిరి ఏబీఎన్ ఆస్తులకు సంబంధించి తమకు అనుకూలంగా తీర్పు వచ్చిన నేపథ్యంలో ఆర్డర్ కాపీలను రెవెన్యూ పోలీసు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు అందజేశారు. గతంలో గాని ఇప్పుడు గాని ఎవరైనా ఆస్తులు కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న అవి చెల్లవు అని తెలిపారు. త్వరలో కొత్త కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎవరైనా సరే ఇరవై ఎకరాలు 19 ఎకరాలు కొనుగోలు చేసి ఉంటే అవి రిటర్న్ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు ప్రసాద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించండి




**ఉదయగిరి, మార్చి 4, ప్రభాతవార్త :** ఆశా కార్యకర్తలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ఎం.శివకల్పన తెలిపారు. మంగళవారం ఆశాడే సందర్భంగా ఉదయగిరి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సకాలంలో యాప్లో సమాచారాన్ని పొందుపరచాలన్నారు. బాల్య వివాహాలు పట్ల అప్రమత్తమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య విద్యాధికారి కలస్పాటి వెంకట సుబ్బయ్య, శాంత కుమారి, సూపర్వైజర్ చెన్నయ్య, అంకమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి




**ఉలవపాడు, మార్చి 4, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం ఉలవపాడు ప్రాజెక్టు వీరేపల్లి పరిధిలోని రామాయపట్నం నందు ఉన్న సీడీపీఓ అరుణ ఆదేశాల మేరకు సూపర్వైజర్ విజయలక్ష్మి అధ్యక్షత మహిళా దినోత్సవం సందర్భంగా భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లులకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల వలన జరిగే అనర్థాల గురించి సూపర్వైజర్ వివరించారు. ఆరోగ్య-1 మహిళ ఆనంద మహిళల గురించి చెప్పారు. ఇందులో భాగంగా యోగా చేయించారు. ర్యాలీ, మానవహారం చేయించి కిశోరిబాలికలకు అవగాహన కల్పించారు.వెలుగు రూపంలో కొవ్వొత్తుల తో అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్తీకర్తలు, తల్లులు, కిశోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఎదుగుదలకు..మంచి పౌష్టికాహారం అవసరం




**ఓబులాయపల్లి(రాపూరు),మార్చి3ప్రభాతవార్త :** ఆడపిల్లలు మంచిగా,ఆరోగ్యంగా ఎదిగేందుకు మంచి పౌష్టికాహారం అవసరమని గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.రాజ్యలక్ష్మ తెలిపారు. మంగళవారం మహిళా దినోత్సవ వారోత్సవాలలో బాగంగా ఓబులాయపల్లి గ్రామంలో గర్భవతులకు, బాలింత లకు ,కౌమారదశ అడపిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. దీంతో పాటు సమాజంలో మహిళా రక్షణకు వున్న చట్టాలు,వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అన్న విషయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యక్రమంలో పలువురుఅంగన్వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

## సెల్స్ టాక్స్ అధికారులు దాడులంటూ పుకార్లు



**ఉదయగిరి, మార్చి 4, ప్రభాతవార్త** ఉదయ గిరి లో సేల్స్టాక్స్ అధికా రులు దాడులు నిర్వ హి స్తున్నారు అంటూ మంగళవారం పుకార్లు షికా ర్లు నిర్వహిస్తున్నారు అంటూ మంగళవారం పుకార్లు షికార్లు అయ్యాయ. దీంతో వస్త్ర వ్యాపా మాంసం వ్యాపారాలు దుకాణాలను మూసివేశారు. రెండు మూడు రోజుల నుంచి ఉదయగిరి ప్రాంతంలో సే ల్స్ అధికారులు వచ్చా రంటూ పుకార్లు దవాహ నంలో వ్యాపించడంలో ఏ క్షణం ఏం జరుగుతుందో అని వ్యాపారులు తమ దుకాణాలను మూసివేస్తున్నారు.